09-09-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - జ్ఞానాన్ని అగ్ని అని అనరు, యోగము అగ్ని, యోగములో ఉండడము ద్వారానే మీ పాపాలు భస్మమవుతాయి, మీరు స్వచ్ఛముగా, తెల్లగా అవుతారు"

ప్రశ్న:- ఏ పిల్లల బుద్ధి రూపీ అంబులపొదిలో జ్ఞాన బాణాలు సదా నిండి ఉంటాయి?

జవాబు:- ఎవరైతే రోజూ చదువును బాగా చదువుతారో మరియు చదివిస్తారో వారి బుద్ధి రూపీ అంబులపొదిలో జ్ఞాన బాణాలు నిండి ఉంటాయి. వారే మాత-పితల సమానముగా ముళ్ళను మొగ్గలుగా మరియు మొగ్గలను పుష్పాలుగా తయారుచేసే సేవను చేయగలుగుతారు. ఎవరైతే బాగా చదువుతారో మరియు చదివిస్తారో వారే ఉన్నత పదవిని పొందుతారు.

పాట:- నా మనస్సు అనే ద్వారములోకి ఎవరు వచ్చారు... (కౌన్ ఆయా మేరే మన్ కే ద్వారే...)

ఓం శాంతి. పిల్లలకు ఓం శాంతి అర్థము అర్థం చేయించడం జరిగింది. ఓం అనగా నేను ఆత్మ. ఆత్మనైన నేను అంటాను - నా స్వధర్మము శాంతి మరియు నేను శాంతిదేశ నివాసిని. ఇక్కడ ఈ ఇంద్రియాలు లభించడంతో మాటలలోకి వస్తాను. ఈ శరీరాన్ని ఆధారముగా తీసుకొని ఆత్మనైన నేను కర్మలు చేస్తాను. కర్మలైతే కర్మేంద్రియాలతోనే చేస్తారు కదా. వీరు ఎవరు, ఎక్కడి నుండి వచ్చారు - అని ఆత్మ అంటుంది. వారిని మనం స్మృతి చేస్తాము, మళ్ళీ ఘడియ-ఘడియ మర్చిపోతాము, ఎందుకంటే ఈ తండ్రి స్మృతిలో ఇంతకుముందు ఎప్పుడూ కూర్చునే కూర్చోలేదు. ఇతర సత్సంగాలలోనైతే ఎదురుగా సన్యాసులు, విద్వాంసులు మొదలైనవారు కూర్చుని ఉంటారు. వారు వేదాలు, ఉపనిషత్తులు, రామాయణము మొదలైనవాటినే వినిపిస్తారు. ఆత్మ బుద్ధిలో శాస్త్రాలే గుర్తుంటాయి. గురువును చూడటం మొదలుపెడతారు. ఇక్కడ - పరమపిత పరమాత్మ వస్తారని మీకు తెలుసు. వారు కూడా ఆత్మయే, కానీ వారు ఉన్నతోన్నతమైన ఆత్మ, వారు వచ్చి వీరిలోకి ప్రవేశిస్తారు. పరమపిత పరమాత్మ వీరిలో కూర్చుని మనకు సహజ రాజయోగాన్ని నేర్పిస్తారని మీకు తెలుసు. మీ బుద్ధి శాస్త్రాల వైపుకు లేక దేహాల వైపుకు వెళ్ళదు. మీరు స్వయాన్ని అశరీరి ఆత్మగా నిశ్చయం చేసుకోవాలి. మొదట ఆత్మయే. ఆత్మ ఆధారముతోనే శరీరము నడుస్తుంది. ఆత్మ అవినాశీ. ఆత్మలమైన మనం అనంతమైన తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటాము. తండ్రి కూర్చుని స్వయం యొక్క మరియు మనుష్య సృష్టి ఆదిమధ్యాంతాల యొక్క పరిచయాన్ని ఇస్తారు. వారినే జ్ఞాన సాగరుడు అని అంటారు. ఈశ్వరుని గురించిన జ్ఞానము మరియు వారి రచన యొక్క జ్ఞానము ఇంకెవ్వరిలోనూ లేదు. ఋషులు, మునులు మొదలైనవారందరూ అనంతము, అనంతము అని అంటూ వచ్చారు. రచయిత మరియు రచన అనంతము, వారి గురించి మాకు తెలియదు అని అంటూ వచ్చారు. తండ్రి కొడుకును ప్రత్యక్షం చేస్తారు అని అంటారు. తండ్రి తమ పరిచయాన్ని పిల్లలకు ఇస్తారు. పిల్లలు తండ్రి పరిచయాన్ని ఇతరులకు ఇస్తారు. మనుష్యులకు ఆ తండ్రి గురించి తెలియని కారణంగా వారిని సర్వవ్యాపి అని అనేస్తారు. ఇప్పుడు పిల్లలైన మీ హృదయములోకి తండ్రి స్మృతి వచ్చింది. మీలో తండ్రి ప్రవేశించారని కాదు. అలా కాదు. తండ్రి పరిచయం లభించింది. ఇప్పుడు తండ్రి - నన్ను స్మృతి చేయండి అని అంటారు. నేను సర్వవ్యాపిని అని అనరు. అలా కాదు. నన్ను స్మృతి చేసినట్లయితే యోగాగ్నితో మీ వికర్మలు వినాశనమవుతాయి. తండ్రి సర్వశక్తివంతుడు కదా. వారిని స్మృతి చేయడం ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. జ్ఞానాన్ని అగ్ని అని అనరు. యోగాన్ని అగ్ని అని అంటారు, దాని ద్వారా పాపాలు భస్మమవుతాయి. ఇంకెవ్వరి స్మృతి ద్వారా పాపాలు భస్మమవ్వవు.

ఆట అంతా భారత్ పైనే తయారుచేయబడి ఉంది. భారత్ వజ్రతుల్యముగా ఉండేది, అంతిమంలో భారత్ మళ్ళీ గవ్వతుల్యముగా అవుతుంది. భారత్ లో వజ్ర-వైఢూర్యాలతో పొదగబడిన మహళ్ళు తయారవుతాయి. సోమనాథ మందిరంలో ఎంత సంపద ఉండేది. భారత్ అంత సుసంపన్నముగా ఇంకే ధర్మంవారు అవ్వలేరు. భారతవాసులు ఎంతో సుఖవంతులుగా ఉండేవారు. పిల్లలైన మీకు ఇప్పుడు గుర్తుకు వచ్చింది. ఇది 5000 సంవత్సరాల నాటి విషయం. క్రైస్టుకు 3000 సంవత్సరాల క్రితం భారతవాసులైన మీరు ఎంత షావుకార్లుగా ఉండేవారు. ఇప్పుడు పూర్తిగా దివాలా తీసేసారు. ప్రభుత్వం ప్రజల నుండి అప్పు తీసుకుంటూ ఉంటుంది. ఈ విషయాలను అనంతమైన తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు.

మీరు శ్రీ శ్రీ అయిన శివబాబా మతముపై నడవడం ద్వారా స్వర్గములోని శ్రేష్ఠ దేవీ-దేవతలుగా అవుతారు. ఇక్కడకు మీరు మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు వచ్చారు. ఏక్ ఓంకార్, సత్ నామ్, కర్తా పురుష్... ఈ మహిమ అంతా ఆ ఒక్కరిదే. వారిని ఎప్పుడూ మృత్యువు కబళించదు. వారే మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తారు. మురికి పట్టిన వస్త్రాలను ఉతుకుతారు. ఆత్మలైన మిమ్మల్ని యోగము మరియు జ్ఞానము ద్వారా తెల్లగా తయారుచేస్తారు. శివబాబాను స్మృతి చేయండి, తద్వారా మీరు చాలా తెల్లగా అవుతారు అని మీకు లక్ష్యము లభిస్తుంది. ఆత్మ మరియు శరీరము, రెండూ సుందరముగా అవుతాయి. నిజానికి మీ పేరు శ్యామసుందర్. సత్యయుగములో శరీరము మరియు ఆత్మ రెండూ సుందరముగా ఉంటాయి. కలియుగములో నల్లగా అవుతారు. సుందరము నుండి నల్లనివారిగా, మళ్ళీ నల్లనివారి నుండి సుందరముగా అవుతారు.

వీరు ఏమీ గురువు లేక పండితుడు కాదు అని మీకు తెలుసు. వీరు పరంధామంలో ఉండే పరమప్రియులైన బాబా. వారు అంటారు - ఎప్పుడైతే ధర్మగ్లాని జరుగుతుందో, భారతవాసులు ధర్మభ్రష్టులుగా, కర్మభ్రష్టులుగా అవుతారో అప్పుడు నేను వస్తాను. ఇది కూడా డ్రామా ఆట. సుసంపన్నులుగా అవుతారు మరియు దివాలా తీసినవారిగా అవుతారు. తండ్రిని నాలెడ్జ్ ఫుల్, జ్ఞానసాగరుడు అని అంటారు. ఎప్పుడైతే భక్తి పూర్తవుతుందో అప్పుడే జ్ఞానసాగరుడు వస్తారు. జ్ఞానాంజనాన్ని సద్గురువు ఇవ్వడంతో అజ్ఞానాంధకారము వినాశనమవుతుంది. ఈ సమయంలో అందరూ కుంభకర్ణుని వలె అజ్ఞాన నిద్రలో నిద్రించి ఉన్నారు. ఓ గాడ్ ఫాదర్ అని అంటారు కానీ తండ్రి గురించి తెలియనే తెలియదు. ఇప్పుడు స్వయాన్ని ఆత్మగా నిశ్చయం చేసుకోండి అని తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. ఆత్మయే పతితముగా అవుతుంది, మళ్ళీ పావనంగా అవుతుంది. సత్యయుగములో పావనముగా ఉండేవారు, మళ్ళీ 84 జన్మలు తీసుకుని పతితముగా అయ్యారు. వీరికి కూడా ఇంతకుముందు తెలియదు, ఇది వీరి అనేక జన్మల అంతిమ జన్మ అని ఇప్పుడు తెలుసుకున్నారు. వీరు అన్ని విషయాలలో అనుభవజ్ఞులు. తప్పకుండా అనుభవీ తనువే కావాలి కదా. వీరు గురువులు మొదలైనవారిని ఆశ్రయించారు. శ్రీకృష్ణుడు ఏమైనా గురువులు-పండితులు మొదలైనవారిని ఆశ్రయించవలసి ఉంటుందా. ఇది తికమక దారుల ఆట. వారు కూర్చొని తమ ఊహలను తయారుచేసారు. బ్రాహ్మణ కులభూషణులైన మీరు ఉన్నతమైనవారు. మీరు ఈశ్వరీయ సంతానము. ఇక్కడ మీరు యజ్ఞానికి సత్యాతి-సత్యమైన సేవను చేస్తారు. వాస్తవానికి మీరు ఆత్మిక సమాజ సేవకులు, వారు దైహికమైనవారు.

ఆత్మలనే తండ్రి చదివిస్తారు. ఆత్మ చదువుకుంటుంది కదా. ఆత్మ వింటుంది. నేను బ్యారిస్టరుగా అయ్యాను... అని ఆత్మ అంటుంది. ఇప్పుడు నేను నరుని నుండి నారాయణునిగా అవుతున్నాను అని ఆత్మ అంటుంది. బాబా అలా తయారుచేస్తారు. ఈ అనంతమైన బాబా అందరికీ తండ్రి. వీరు మనకు రాజయోగాన్ని నేర్పిస్తారు. వీరు నిరాకారుడు. బ్రహ్మ, విష్ణు, శంకరులను భగవంతుడు అని అనరు, వారు దేవతలు. బ్రహ్మ దేవతాయ నమః అని అంటారు కదా. ఈ సాకారుడు ఎప్పుడైతే సూక్ష్మవతన వాసియైన అవ్యక్తునిగా అవుతారో, అప్పుడు వీరిని దేవత అని అంటారు. ఇవన్నీ అర్థం చేసుకోవలసిన మరియు అర్థం చేయించవలసిన విషయాలు. రోజురోజుకు గుహ్యాతి-గుహ్యమైన విషయాలను వినిపిస్తారు కావున వాటిని కూడా వినాలి. ఒకవేళ తీరిక లేదు, వినలేము అని అంటే బుద్ధి రూపీ అంబులపొదిలో కొత్త-కొత్త జ్ఞాన బాణాలు ఎలా నిండుతాయి. ఎవరైతే బాగా చదువుకుని ఇతరులను చదివిస్తారో వారే ఉన్నత పదవిని పొందుతారు. బాబా-మమ్మా కూడా చదువుకుంటారు మరియు చదివిస్తారు కదా. కావున ఎవరైతే ముళ్ళను మొగ్గలుగా మరియు పుష్పాలుగా తయారుచేస్తూ ఉంటారో, వారే ఉన్నత పదవిని పొందుతారు. ఇది చాలా సహజము. ఇందులో భయపడవలసిన అవసరం కూడా లేదు. ఇది చాలా కష్టము, అసంభవము అని చాలామంది అంటారు. అరే, మరి ఈ లక్ష్మీ-నారాయణులు ఎలా తయారయ్యారు! ఇది ఎవరికీ తెలియదు. తండ్రి అంటారు, నేను ఇతనిలోకి ప్రవేశించాను. ఇతను పూర్తి 84 జన్మలు తీసుకున్నారు. ఈ విషయం వీరికి తెలియదు. నీవు శ్రీకృష్ణపురికి యజమానిగా ఉండేవాడివి అని నేను తెలియజేస్తాను. ఇప్పుడు అది గతించిపోయింది, ఒక స్వప్నములా గతించిపోయింది. ఎవరెవరెవరు ఏయే పాత్రను అభినయించారో, అది గతించిపోయింది. మీకు బ్రహ్మాండము, మూలవతనము, సూక్ష్మవతనము గురించి, బ్రహ్మ, విష్ణు, శంకరుల చరిత్ర గురించి తెలుసు. శివబాబా, లక్ష్మీ-నారాయణులు మొదలైనవారందరి చరిత్ర గురించి తెలుసు. మీ బుద్ధిలో మొత్తం జ్ఞానమంతా ఉంది. బ్రాహ్మణ వర్ణము అన్నింటికన్నా ఉన్నతమైనది. పిలక బ్రాహ్మణులకు గుర్తు. బ్రాహ్మణులకన్నా పైన శివబాబా ఉన్నారు. బ్రాహ్మణ, దేవత, క్షత్రియ, వైశ్య, శూద్ర... మీరు ఈ చక్రము చుడతారు. హమ్ సో, సో హమ్ అన్నది మీకే వర్తిస్తుంది. మనమే శూద్రులుగా ఉండేవారము, మళ్ళీ మనమే బ్రాహ్మణులుగా అయ్యాము, మళ్ళీ మనమే దేవతలుగా అవుతాము. ఇది ఎంత సహజమైన విషయము! అంతేకానీ ఆత్మ అయిన మనమే పరమాత్మ అని అనడము, తండ్రిని

సర్వవ్యాపి అని అనడము, ఇది తండ్రిని నిందించడము. ఇప్పుడు తండ్రి వచ్చారు. తండ్రి అర్థం చేయిస్తారు - ఈ రావణుడు మీకు అందరికన్నా పాత శత్రువు, ఇతను మిమ్మల్ని ఈ విధంగా పతితులుగా, గవ్వతుల్యముగా చేసాడు. మాయను జయించినవారు జగత్తును జయిస్తారు అని అనడం జరుగుతుంది. మాయ ఎన్నో తుఫానులను తీసుకువస్తుంది, ఎంతో హైరానా పరుస్తుంది. ఇందులో భయపడకూడదు. బాబా, కృప చూపించండి అని అనడం కాదు. తండ్రి అంటారు, మీరు చదువుకుని మీపై మీరే కృప చూపించుకోండి. అంతేకానీ నా కృపతో మీరు చిరంజీవులుగా అవుతారని కాదు. ఎక్కువ ఆయువు కలవారైతే దేవతలే. మీరు ఇక్కడ స్కూల్లో కూర్చున్నారు. మేము ఈశ్వరీయ కాలేజీకి వెళ్తున్నాము అని మీరు అంటారు. స్వర్గ రచయిత తప్పకుండా దేవీ-దేవతలనే తయారుచేస్తారు. భగవానువాచ - మీకు స్వయం యొక్క మరియు మొత్తం సృష్టి ఆదిమధ్యాంతాల యొక్క రహస్యాన్ని అర్థం చేయిస్తాను. ఈ ప్రపంచపు చక్రమేదైతే ఉందో దానిని అర్థం చేసుకోవాలి. ఈ స్వదర్శన చక్రాన్ని తిప్పడం ద్వారా మీరు చక్రవర్తీ రాజా-రాణులుగా అవుతారు. పవిత్రముగా అయితే తప్పకుండా అవ్వాలి. తండ్రితో ప్రతిజ్ఞను చేయాలి. లేదంటే మృత్యు ముఖములోకి వెళ్ళిపోతారు, ఆ తర్వాత ఇంతటి ఉన్నత పదవిని పొందలేరు. కామచితి ద్వారా నల్లగా అవుతారు. జ్ఞానచితిపై కూర్చోవడం ద్వారా మీరు తెల్లగా అవుతారు. పిల్లలను తెల్లగా చేయడం, ఇది తండ్రి పని మాత్రమే, దీని కొరకు తప్పకుండా సంగమములోనే రావలసి ఉంటుంది. ఇది అన్నింటికన్నా ఉత్తమమైన యుగము, ఈ సమయములో ఆత్మ మరియు పరమాత్మల మేళా జరుగుతుంది. నిరాకారుడైన తండ్రి ఈ శరీరాన్ని అద్దెకు తీసుకున్నారు ఎందుకంటే వారికి తమ శరీరమైతే లేదు. ఈ జ్ఞాన చక్షువును ఒక్క ఆ జ్ఞానేశ్వరుడు తప్ప ఇంకెవ్వరూ తెరువలేరు. పావన ఆత్మలెవరైతే వస్తారో వారు మళ్ళీ పతితముగా అవుతారు. సతో, రజో, తమోలలోకైతే అందరూ రావలసిందే. ఈ సమయంలో అందరూ పతితులుగా ఉన్నారు మరియు అందరూ ఇక్కడే ఉన్నారు. ఎవ్వరూ తిరిగి వెళ్ళలేదు. ఇప్పుడు పిల్లలైన మీరు విశ్వానికి యజమానులుగా అవుతున్నారు. శివబాబా అంటారు - నేను నిష్కామిని, మిమ్మల్ని విశ్వానికి యజమానులుగా చేస్తాను, నాకు ఫలము కోసం ఏ కోరిక లేదు. కావున వారు నిష్కామి అయినట్లే కదా.

బాబా అర్థం చేయించారు - ఇక్కడ స్వయాన్ని ఆత్మగా భావిస్తూ అశరీరిగా అయి కూర్చోండి. ఇప్పుడు మనం తిరిగి వెళ్తాము, మళ్ళీ స్వర్గములో రాజ్యం చేసేందుకు వస్తాము. ఈ శరీరాన్ని వదిలి అశరీరిగా అయి వెళ్ళాలి. శరీరం పాతబడింది. ఇప్పుడు మళ్ళీ మనం తిరిగి ఇంటికి వెళ్తాము. కల్ప-కల్పమూ మనం రాజ్యం తీసుకుంటాము, మళ్ళీ పోగొట్టుకుంటాము. బాబా అయితే సుఖ-దుఃఖాలనేమీ ఇవ్వరు. వారు సదా సుఖదాత. బాబా అర్థం చేయించారు - ఈ వినాశ జ్వాల ఈ రుద్ర జ్ఞాన యజ్ఞము నుండి ప్రజ్వలితమయ్యింది. పిల్లలు సాక్షాత్కారాలలో కూడా చూసారు. దేనినైతే సాక్షాత్కారములో చూసారో దానిని మళ్ళీ ఈ నేత్రాలతో కూడా చూస్తారు. దివ్యదృష్టితో ఏదైతే చూసారో, అదే విధముగా ప్రాక్టికల్ గా మీరు వెళ్ళి స్వర్గములో విరాజమానమవుతారు. ఇప్పుడు మీరు శ్రీకృష్ణపురిలోకి వెళ్ళేందుకు పురుషార్థం చేస్తున్నారు. భక్తుల కళ్యాణం చేసేందుకు, గతి-సద్గతులను ఇచ్చేందుకు భగవంతుడు వస్తారు. కావున మీరు భగవంతుని ద్వారా స్వర్గ వారసత్వాన్ని తీసుకుంటున్నారు. జ్ఞానము మరియు భక్తి, ఇవి రెండు విషయాలు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. చదువును చదువుకుని స్వయంపై తమకు తామే కృప చూపించుకోవాలి. తండ్రిని కృప చూపించమని అడగకూడదు. శ్రీశ్రీ శ్రీమతంపై నడుస్తూ ఉండాలి.

2. స్వదర్శన చక్రధారిగా అయి మాయాజీతులుగా జగత్ జీతులుగా అవ్వాలి. మాయకు భయపడకూడదు మరియు గాభరా చెందకూడదు. అశరీరిగా అయ్యే అభ్యాసము చేయాలి.

వరదానము:- ఒకే సమయములో మనస్సు, వాణి మరియు కర్మలతో తోడు-తోడుగా సేవ చేసే సఫలతా సంపన్న భవ

ఎప్పుడైనా ఏదైనా స్థానములో సేవ మొదలుపెడితే ఒకే సమయంలో అన్ని రకాల సేవలను చెయ్యండి. మనసాలో శుభ భావన, వాణిలో తండ్రితో సంబంధాన్ని జోడింపజేసే శుభ కామన యొక్క శ్రేష్ఠ మాటలు మరియు సంబంధ-సంపర్కములోకి రావటం ద్వారా స్నేహము మరియు శాంతి స్వరూపముతో ఆకర్షితము చెయ్యండి. ఇటువంటి అన్ని రకాల సేవలను తోడు-తోడుగా చేసినట్లయితే సఫలతా

సంపన్నులుగా అవుతారు. సేవ యొక్క ప్రతి అడుగులో సఫలత నిండి ఉంది - ఈ నిశ్చయము ఆధారముపైనే సేవ చేస్తూ నడవండి.

స్లోగన్:- శుద్ధ సంకల్పాలను మీ జీవితపు అమూల్య ఖజానాగా చేసుకున్నట్లయితే స్వయము మరియు ఇతరుల కల్యాణము నిండి ఉన్నటువంటి సంకల్పాలే ఉత్పన్నమవుతాయి.